# పత్రిక గమనిక

Dt.27-08-2018

పామ్ అయిల్ సాగులో రైతుకు గిట్టుబాటు ధర కల్పించుటకై కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన Commission for Agricultural Costs and Prices (CACP)కమిటి సమావేశమై వివరముగా చర్చించడం జరిగింది. ఈ సమావేశమునకు అధ్యక్షత వహించని శ్రీమతి శైలజ శర్మా, సెక్రెటరీ (CACP),GOI మరియు శ్రీ. సి. పార్థసారధి,IAS,APC,Prl. Secy.,శ్రీమతి కే. నిర్మలా,IAS,MD,TS OILFED, శ్రీ. ఎల్. వెంకట్ రామ్ రెడ్డి,ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ సంచాలకులు, శ్రీ. నిఖిల్ అగర్వాల్, డిప్యూటీ డైరెక్టర్,CACP,GOI, ఉద్యాన మరియు అయిల్ ఫెడ్ అధికారులు, పామ్ ఆయిల్ ప్రాసెసోర్స్,ఆయిల్ పామ్ రైతులు ఈ సమావేశంలో పామ్ ఆయిల్ సాగు ఖర్చు మరియు గిట్టు బాటు ధర పై చర్చించారు.

ఈ కమిటి ఇంతకు ముందర, నవంబర్ లో తెలంగాణ రాష్ట్రంతో పాటు పామ్ఆయిల్ పంట పండించే వివిధ రాష్ట్రాలలో పర్యటించి సమగ్ర నివేదిక తయారు చేయడం జరిగింది.

ఈ నివేదికలో ముఖ్యంగా, ఒక హెక్టారు అయిల్ పామ్ పంట పండించేటందుకు అయ్యే ఖర్చు, క్రూడ్ పామ్ఆయిల్ ధర మరియు నూనె రికవరీ శాతము (OER)పెంచుటకై రైతులు మరియు ప్రాసెసర్లు

తీసుకోవాల్సిన చర్యలు, రైతుకు గిట్టు బాటు ధర కల్పించటం గురించి చర్చించటం జరిగింది.

Prl. Secy. శ్రీ సి. పార్థసారధి గారు పామ్ ఆయిల్ సాగు ఖర్చు, ముడి చమురు, నూనె రికవరీ  శాతము, గిట్టు బాటు ధర పెంచవల్సిన ఆవశ్యకతను క్షుణ్ణంగా కమిటికి తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఆయిల్ పామ్ సాగుకై గుర్తించబడిన 2.78 లక్షల హెక్టర్లు నోటిఫికేషన్ కోసమై కేంద్ర ప్రభుత్వంకు సమర్పించిన నివేదికగురుంచి కూడా ప్రస్తావించడం జరిగింది.

ఇట్టి సమావేశంలో, రైతులు వారి యొక్క అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తూ, రైతులు పామ్ఆయిల్ గెలలు పండించటానికి అయ్యే ఖర్చు నిర్ణయిస్తూ అదనంగా కొంత శాతం అనగా 30% వరకు లాభాల్ని జోడించి గిట్టు బాటు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

దేశంలో ఎక్కడ లేని విధంగా, మన తెలంగాణ రాష్ట్రం లో ఒక టన్ను పామ్ ఆయిల్ గెలల నుండి వచ్చే నూనె శాతం అత్యధికం అనగా 18.43% దేశంలోనే ఆదర్శంగా నిల్వడం జరిగింది అని CACP అభినందించింది. అదే విదంగా పామ్ ఆయిల్ రైతుల సంక్షేమార్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీస్కుంటున్న చర్యలను,చేపట్టిన ప్రగతిని CACP కోనియాడారు.